# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 10-01-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా ఉపముఖ్యమంత్రి కె పవన్‌కల్యాణ్ ఈరోజు రామస్వామిపేట వద్ద రహదారి పనులను పరిశీలించారు.**
2. **భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతుల నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం సులభతరం చేసిందని పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు.**
3. **రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా నైపుణ్య గణన కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు.**
4. **వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ప్రముఖ వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.**
5. **ప్రపంచ హిందీ దినోత్సవాన్ని ఈరోజు జరుపుకుంటున్నాం.**

==========================

ఉపముఖ్యమంత్రి కె పవన్‌కల్యాణ్ కాకినాడ జిల్లా పిఠాపురంలో ఈరోజు పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా రాజమహేంద్రవరం నుంచి పిఠాపురం వెళ్లే మార్గంలో రామస్వామిపేట వద్ద ఏడీబీ రహదారి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులపై వివరాలను తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే డ్రైనేజీ సౌకర్యం, నిర్మాణ పనుల్లో నాణ్యతను పరిశీలించారు.

--------------------------

భవన నిర్మాణాలు, లేఅవుట్ల అనుమతుల నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం సులభతరం చేసిందని పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు. విజయవాడలో క్రెడాయ్ ప్రాపర్టీ షోను మంత్రి ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. భవన నిర్మాణాల అనుమతుల కోసం ఏక గవాక్ష విధానాన్ని అమల్లోకి తెచ్చామని మంత్రి తెలుపుతూ,

వాయిస్ …27 సెకన్లు

--------------------------

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నైపుణ్య గణన కార్యక్రమానికి అవసరమైన సాంకేతిక సహకారాన్ని అందించడానికి ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థ ఇన్ఫోసిస్ ముందుకు వచ్చిందని ఐటి శాఖ మంత్రి నారా లోకేష్

తెలిపారు. అమరావతిలో నారా లోకేష్ సమక్షంలో ఇన్ఫోసిస్, ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ మధ్య ఈరోజు అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమం కింద కృత్రిమ మేధను –ఎఐని ఉపయోగించి అభ్యర్థుల నైపుణ్యాల ముందస్తు ధృవీకరణ కోసం డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను ఏర్పాటు చేసేలా ఇరు పక్షాల మధ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా నైపుణ్య గణన కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. రాష్ట్రంలో యువత ప్రస్తుత నైపుణ్యాలను అంచనా వేసి, మార్కెట్ అవసరాలకు తగ్గట్టుగా వారికి శిక్షణ ఇవ్వడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని మంత్రి వివరించారు.

---------------------------

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరిగే మహాకుంభ్ 2025 సందర్భంగా ఆకాశవాణికి సంబందించిన "కుంభవాణి ఛానెల్"ను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా కుంభ మంగళ్ వాయిద్యాన్ని కూడా ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రసారభారతి సీఈవో గౌరవ్ ద్వివేది, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆకాశవాణి కుంభవాణి ఛానెల్ ఈరోజు నుండి ఫిబ్రవరి 26వ తేదీ వరకు ఉదయం 5 గంటల 55 నిమిషాల నుండి రాత్రి 10 గంటల 5 నిమిషాల వరకు మహా కుంభ మేళాపై అనేక కార్యక్రమాలను ప్రసారం చేస్తుంది. అమృత్ స్నాన్ ప్రత్యక్ష వ్యాఖ్యానం కుంభవాణి ఛానెల్ ద్వారా ప్రసారం అవుతుంది. ఈ కార్యక్రమాలను 103.5 మెగా హెడ్జ్ పీక్వెన్సీ, న్యూస్ ఆన్ ఎయిర్ యాప్, వేవ్స్ ఓటీటీలోనూ వినవచ్చు.

---------------------------

రాష్ట్రంలో చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా కల్పించేలా ప్రతి నెలా ప్రదర్శనలను నిర్వహిస్తున్నామని చేనేత, జౌళి, శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. విజయవాడలోని హ్యాండ్లూమ్ మార్కెటింగ్ ఎక్స్ పోను మంత్రి నిన్న ప్రారంభించి.. అక్కడ ఏర్పాటు చేసిన దుకాణాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, వస్త్ర ప్రదర్శనలు, ఎక్స్ పోల నిర్వహణతో చేనేత వస్త్రాల విక్రయాలు పెరిగాయని తెలిపారు. వారంరోజుల పాటు నిర్వహించే ఈ ఎక్స్ పోలో 49 స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలియజేస్తూ,

వాయిస్ ..30 సెకన్లు

---------------------------

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ –ఏపీఎస్ఆర్టీసీలో పది వేల విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ చెప్పారు. కృష్ణా జిల్లా అవనిగడ్డ డిపోకు రెండు సూపర్ లగ్జరీ బస్సులను శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆర్టీసీ ఛైర్మన్ మాట్లాడుతూ,ఆర్టీసీలో ఇకపై కొనే బస్సులన్నీ విద్యుత్తుతో నడిచేవే ఉంటాయన్నారు. సంక్రాంతి రద్దీ నియంత్రణకు 7 వేల 200 బస్సులు నడుపుతున్నట్లు చెప్పారు.

---------------------------

రాష్ట్ర వ్యాప్తంగా వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ప్రముఖ వైష్ణవ ఆలయాలలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి

విక్రమార్క, రాష్ట్ర మంత్రులు వి.అనిత, కొలుసు పార్థసారథి, ఎస్.సవిత, నిమ్మల రామానాయుడు తదితరులు ఉత్తర ద్వారం నుంచి దర్శించుకున్నారు.

ప్రకాశం జిల్లా ఒంగోలులోని శ్రీ ప్రసన్న చెన్నకేశవస్వామి ఆలయం, నెల్లూరు నగరంలో శ్రీ రంగనాథ స్వామి వారి ఆలయం, అనంతపురంలోని చెన్నకేశవ స్వామి దేవాలయం తదితర ఆలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని భక్తులు దర్శించుకుంటున్నారు. గుంటూరు జిల్లా తెనాలిలోని వైకుంఠపురం శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

వాయిస్ ..29 సెకన్లు

---

ప్రపంచ హిందీ దినోత్సవాన్ని ఈరోజు జరుపుకుంటున్నాం. 1975లో మహారాష్ట్రలోని నాగపూర్‌లో జనవరి 10న జరిగిన మొదటి ప్రపంచ హిందీ సదస్సుకు గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. అలాగే హిందీ భాష వినియోగాన్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం జనవరి 10న ప్రపంచ హిందీ దినోత్సవం లేదా విశ్వ హిందీ దివస్‌ను జరుపుకుంటున్నాం.

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఢిల్లీలోని ఎర్రకోటవద్ద ఈనెల 23వ తేదీ నుంచి 31వ తేదీ వరకు కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో “భారత్ పర్వ్” కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో 26 కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలు పాల్గొంటున్నాయి. ఇందులో భాగంగా మిషన్ లైఫ్, ఒక జిల్లా –ఒక ఉత్పత్తి, దేఖో అప్నా దేశ్, ఓకల్ ఫర్ లోకల్ వంటి పలు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. అలాగే వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించిన సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రదర్శించే చేనేత హస్త కళలు, వంటలు తదితర అంశాలపై స్టాళ్లను ఏర్పాటు చేశారు.

---

విజయవాడ డివిజన్ పరిధిలోని సాంకేతిక పరమైన మరమ్మతుల కోసం రేపు, ఎల్లుండి నాలుగు రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. 11వ తేదీ కాకినాడ పోర్ట్– విశాఖపట్నం, విశాఖపట్నం–కాకినాడ పోర్ట్, 12వ తేదీ గుంటూరు– విశాఖపట్నం విశాఖపట్నం– గుంటూరు రైళ్లను రద్దు చేస్తున్నట్టు అధికారులు ప్రకటించారు. రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు రైళ్ల రద్దును గమనించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

---

వృత్తి విద్యనభ్యసిస్తున్న 11వ తరగతి విద్యార్థులకు సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ఇంటర్నెట్ షిప్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ పథక సంచాలకులు ఎస్ పి డి బి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10 నుంచి 19వ తేదీ వరకు ఆయా పాఠశాలల్లో ఈ కార్యక్రమాలు జరుగుతాయని పేర్కొన్నారు. గత ఏడాది దసరా సెలవుల్లో 10, 11, 12 తరగతుల విద్యార్థులు 8 వేల మంది ఇంటర్నెట్ షిప్‌లో పాల్గొన్నారనీ తెలిపారు. ఈసారి 10 విభాగాలలో ఇంటర్నెట్ షిప్ జరగనుందని ఆయన తెలిపారు.

====================